ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శ

నాయకం లక్ష్మణ్ ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట, జులై 19 : బీఆర్ఎస్ నాయకుడు 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ ఇటీవల ప్రమాదంలో గాయ పడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శుక్రవారం లక్ష్మణ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నాయకుడు పాల సాయిరాం, కౌన్సిలర్ నాగ రాజు రెడ్డి ఉన్నారు.

సిద్దిపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడు కాస సత్యనారాయణకు ఇటీవల కాలుకు తీవ్ర గాయాలై చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు శుక్రవారం పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

-సిద్దిపేట కమాన్, జూలై 19

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, జూలై 19: మండల పరిధిలోని అయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వచ్చిన చెక్కులను అందజేశారు. మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, మోహన్‌బాబు ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో పిచ్చిమొక్కల తొలిగింపు

కార్యాలయం చుట్టూ గడ్డిని తొలిగింపజేస్తున్న ఎంపీడీవో రామ్మోహన్

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 19 : మద్దూరు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉండడంపై ఈ నెల 15న 'నమస్తేతెలంగాణ దినపత్రిక'లో 'పరిశుభ్రతపై పట్టింపేది?'అనే శీర్షిక ప్రచురితమైంది. కథనానికి స్పందించిన ఎంపీడీవో రామ్మోహన్ శుక్రవారం కార్యాలయం చుట్టూ పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలను సిబ్బందితో తొలిగింపజేశారు. సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపాక ఫిషరీష్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

తిరుపతి, రాజులకు సర్టిఫికెట్ అందజేస్తున్న మత్స్యశాఖ కమిషనర్ ప్రియంక

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 19 : కొండపాక ఫిషరీష్‌కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో జరిగిన జాతీయ స్థాయి మత్స్య శిఖరాగ్ర సమావేశంలో సిద్దిపేట జిల్లాలో మత్స్యకారులకు సేవలందించమే లక్ష్యంగా ప్రకృతి పర్యావరణ సంస్థ నేతృత్వంలో ఏర్పాటైన కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పనితీరును కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రసంసించింది. 500 మంది ముదిరాజ్ మత్స్యకారుల భాగస్వామ్యంతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ప్రయోజనాలను పొందేలా కృషి చేస్తున్న కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో నారాదాసు ఈశ్వర్‌తో పాటు పాలక వర్గాన్ని తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ప్రియంక అభినందించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మత్స్యశాఖ కమిషనర్ ప్రియంక చేతుల మీదుగా తిరుపతి, రాజులు సర్టిఫికెట్లు అందుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, జూలై 19 : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని అనభేరి, సింగిరెడ్డి స్మారక భవనంలో జరిగిన హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్, నాయకులు కొమ్ము ల భాస్కర్, సత్యనారాయణ, గూడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవజత శిశువు మృతి

మృతి చెందిన శిశువు

బెజ్జంకి, జూలై 19 : మండల కేంద్ర పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గుబిరే నరేశ్ సతీమణి వర్షిణి స్థానిక ప్రైవేట్ దవాఖానలో డెలవరీ కోసం అడ్మిట్ అయ్యింది. శుక్రవారం ఉదయం ఆమెకు శస్త్ర చికిత్స చేయగా పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. దవాఖానలో పిల్లల వైద్యుడు లేక పోవడంతో కరీంనగర్‌లోని పిల్లల దవాఖానకు తీసుకెళ్లాలని ప్రైవేట్ దవాఖాన యాజమాన్యం సూచించింది. దీంతో వారు నవజత శిశువును తమ వాహనంలో కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో తీవ్ర అస్వస్థకు గురై శిశువు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. శిశువు మృతికి బెజ్జంకిలోని దవాఖాన యాజమాన్యం కారణమని ఆరోపిస్తూ దవాఖాన ఎదుట బైఠయించారు. విషయం తెలుసుకున్న సీఐ శ్రీనివాస్, ఎస్సై కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకోని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం ఇరువర్గాల చెందిన వారు మాట్లాడుకోవడంతో సమస్య సద్దుమనిగింది. తల్లి మత్తు నుంచి తేరకోక ముందే బిడ్డ మృతిచెందడంతో పాప కుటుంబ సభ్యుల రోదనలు ప్రతి ఒక్కరినీ కలిచివేసింది.

హుస్నాబాద్‌టౌన్ : ట్రైర్లలో నిలిచిన వర్షపు నీటిని పారబోస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

గజ్వేల్ : నీల్వ నీటిని పారబోస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ నర్సయ్య

సిద్దిపేట : తొట్టిలో నిల్వ ఉన్న నీటిని తొలిగిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి

పరిసరాల శుభ్రత పాటించాలి

సిద్దిపేటజిల్లాలో శుక్రవారం 'డై'డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు పరిశుభ్రత పాటించాలని ప్రజాప్రతినిధులు సూచించారు. హుస్నాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న. గజ్వేల్‌లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సిద్దిపేటలో మునిపల్ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొని నిల్వ ఉన్న తొట్టిల్లో నీటిని పారబోశారు. మద్దూరులో నిర్వహించిన 'డై'డే లో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొని మురుగునీటిలో ఆయిల్‌బాల్స్‌ను వేశారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూలై 19

మద్దురులో ఆయిల్‌బాల్స్‌ను వేస్తున్న పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు

గజ్వేల్ : కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న సిబ్బంది

మొక్కల్ని సంరక్షించాలి

సిద్దిపేట, జులై 19 : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించడం అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అన్నారు. శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ అధికారులతో కలిసి మొక్కలకు నీరు పెట్టారు. మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఈలు రంజిత్, దిలీప్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

గజ్వేల్, జూలై 19 : ఇంటింటికీ పంపిణీ చేసే మొక్కలను ప్రతి ఒక్కరూ పెంచాలని అప్పుడే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. శుక్రవారం ఆయా వార్డుల్లో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేసి, విద్యార్థులతో కలిసి ఆరో వార్డులో , ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఉమాశశి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

దుబ్బాకలో..

దుబ్బాక, జూలై 19 : వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం దుబ్బాక మున్సిపల్ లోని 12, 13 వార్డుల ప్రజలకు మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి పూల మొక్కలు పంపిణీ చేశారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్ యాదమ్మ పాల్గొన్నారు.

సిద్దిపేట : మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నీరు పడుతున్న కమిషనర్ ప్రసన్న రాణి

శాకంబరీదేవిగా సరస్వతీమాత

శాకంబరీదేవిగా వర్గల్ సరస్వతీమాత

వర్గల్, జూలై 19 : వర్గల్ విద్యాధరిగిరి నివాసిని చదువులతల్లి సరస్వతీమాత శుక్రవారం మూలనక్షత్రం పురస్కరించుకొని సర్వప్రాణుల సంరక్షురాలిగా కొలువుదీరి, ఆషాఢమాసంలో భక్తజనులు కొలిచే శాకంబరీ దేవిగా భక్తులను కటాక్షించింది. ఆలయ వ్యవస్థాపక అధ్యక్ష, చైర్మన్ చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లక్షపుష్పార్చన, లక్షద్రాక్ష అర్చన, యాగశాలలో చండీహోమం తదితర ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

హుస్నాబాద్ పట్టణంలోని కేరళ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం పొలాల బాట పట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా హుస్నాబాద్ పట్టణ శివారులోని పలు పంటలను సందర్శించారు.

-హుస్నాబాద్, జూలై 19

సంస్కృతికి నిదర్శనం చేనేత హస్తకళలు

హస్తకళ మేళాలో వస్త్రాలలను కొనుగోలు చేస్తున్న మహిళలు

సిద్దిపేట టౌన్, జూలై 19 : మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే చేనేత హస్తకళ మేళా సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్ వేదికగా శుక్రవారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. హస్తకళ మేళాలో ఏన్నో కళకృతులు, కళబండాగారాలకు నిలయంగా అద్భుతంగా ఏర్పాటు చేశారు. చేనేత వస్త్రాలు అందరిననీ ఆకట్టుకుంటున్నాయి.

ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి

మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, జూలై 19 : రాష్ట్రంలో బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ లబ్ధిదారుల జాబితాలో చాలా మంది రైతుల పేర్లు రాలేదని అర్హులైన వారందరినీ గుర్తించి అధికారులు వారికి అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి.. బీఆర్ఎస్, హరీశ్‌రావుల మీద విమర్శలు మాని ప్రజలకు సేవ చేసే ఆలోచన చేస్తే బాగుంటుందని హితువు పలికారు.

స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి

చేర్యాలలో అమ్మమాట-అంగన్‌వాడీబాట కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్

చేర్యాల, జూలై 19 : అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులు వచ్చే విధంగా టీచర్లు, సిబ్బంది స్నేహపూర్వక వాతావరణం పెంపొందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్‌రెడ్డి కోరారు. పట్టణంలో శుక్రవారం 7,8,9,12 కేంద్రాలు సంయుక్తంగా అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఏఎన్ఎం అమృత, విజయలక్ష్మి, టీచర్లు పాల్గొన్నారు.

వేచరేణిలో ర్యాలీ

మండలంలోని వేచరేణి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఐదేండ్లలోపు చిన్నారులను కేంద్రంలో చేర్పించాలని కోరారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

గజ్వేల్, జూలై 19 : ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎల్లయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐవోసీ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ భూమి అభివృద్ధి చేసి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ భూముల వద్ద బోర్డులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేయాలన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే భూము లు అన్యాక్రాంతమతున్నాయని, సమగ్ర సర్వే చేసి పరిరక్షించాలన్నారు. నాయకులు రంగారెడ్డి, స్వామి, అహ్మద్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

సిద్దిపేట టౌన్,జూలై 19 : విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నతంగా ఎదగాలని సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ సీఐ దుర్గ సూచించారు. సిద్దిపేట ప్రతిభ కళాశాలలో శుక్రవారం మహిళ రక్షణ,నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. కళశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌చారి, స్నేహిత మహిళా సపోర్టు సెంటర్ కో-ఆర్డినేటర్ వసంత,ఏఎస్ఐ,షీటీమ్ సిబ్బంది ఉన్నారు.

చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

చేర్యాల, జూలై 19 : చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలిని ప్రభుత్వం నియమించింది. చైర్‌పర్సన్‌గా నల్లనాగుల శ్వేత, వైస్ చైర్మన్‌గా కామిడి జీవన్‌రెడ్డి, కమిటీ మెంబర్లుగా ఇర్రి రాంరెడ్డి, అసర్ల అం జయ్య, అర్జుల పోషిరెడ్డి, వంగ కృష్ణారెడ్డి, బైటి శ్రీనివాస్, దరావత్ లక్ష్మి, సింగపాక కుమార్, చల్లా అండాలు, బండారి కనకయ్య, బైరగోని భానుప్రకాశ్, పాల లక్ష్మీనారాయణ, తడ్క లింగమూర్తిలతో పాటు జనగామ జిల్లా పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చేర్యాల, మున్సిపల్ చైర్‌పర్సన్‌లను నియమించారు. ఇటీవల గత మార్కెట్ పాలక మండలి పదవికాలం ముగియడంతో నూతన కమిటీని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియమించారు.

గొట్లచెరువుకు మరమ్మతులు

వర్గల్, జూలై 19 : వర్గల్ మండలం నెంటూర్ గొట్లచెరువును మిషన్‌కాకతీయ పనుల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఆకర్షణీయంగా మినీట్యాంక్‌బండ్ తరహాలో మరమ్మతులు చేపట్టనున్నట్లు వర్గల్ మండలం మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నిమ్మరంగారెడ్డి తెలిపారు. శుక్రవారం ఇరిగేషన్‌శాఖ సిబ్బందితో కలిసి గొట్లచెరువు కట్టపై ముళ్లపొదల తొలిగింపును పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, సిబ్బంది జానీ, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

హుస్నాబాద్, జూలై 19: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లంబజార్‌లో నివాసం ఉంటున్న పోలు సాంబయ్య (53) అనే వ్యక్తి గురువారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతు కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్‌లో ఉండే సాంబయ్య తన భార్యతో కలిసి మూడేండ్ల క్రితం హుస్నాబాద్‌లోని తమ బంధువుల ఇంటికి వచ్చి అక్కడే హమాలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కుటుంబ కలహాలు అధికమయ్యాయి. దీంతో మనస్తాపానికి గురై నివాసం ఉంటున్న ఇంటి ఎదుటే బాత్‌రూమ్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య రమ ఫిర్యాదుతో శవానికి పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం స్థానిక సర్కారు దవాఖానకు పంపామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శుక్రవారం పోలీసులు తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడు

దుబ్బాక,జూలై19 : జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన దుబ్బాక మండలం కమ్మర్‌పల్లిలో నెలకొన్నది. దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన గాంతుల నందకుమార్ (22) ఏడు నెలల కిందట రజిత అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొంతకాలంగా నంద కుమార్ ఖాళీగా ఉండటంతో తల్లిదండ్రులు మందలించారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్నేహితుడికి ఫోన్ ద్వారా గ్రామ శివారులో పురుగుల తాగినట్లు తెలిపాడు. తుది శ్వాసతో ఉన్న నంద కుమార్‌ను దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై గంగరాజు తెలిపారుతెలిపారు.

కారు చెట్టుకు ఢీకొని యువకుడి మృతి

గజ్వేల్, జూలై 19 : చెట్టుకు కారు ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మార్గంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్‌అండ్‌ఆర్ కానీలోని ఎటిగడ్డకిష్టాపూర్ గ్రామానికి చెందిన నిమ్మరాజు రాజేశ్ (20) అతడి స్నేహితుడు మురళి ఇద్దరు కలిసి గజ్వేల్ నుంచి ప్రజ్ఞాపూర్ వైపు కారులో వెళ్తుండగా ముందున్న వాహనాన్ని తప్పించబోయి చెట్టును ఢీకొని, అక్కడికక్కడే మృతి చెందాడు. కారు నడుపుతున్న మురళికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మైనరును మోసగించిన నిందితుడికి రిమాండ్

సిద్దిపేట టౌన్, జూలై 19 : బాలికకు ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి వివాహం చేసుకున్న నిందితుడిని సిద్దిపేట పోలీసులు రిమాండ్‌కు తరలించారు. టూటౌన్ సీఐ ఉపేందర్ వివరాల ప్రకారం.. పట్టణంలో నర్సాపురానికి చెందిన దాసరి మహేశ్, కాలనీకి చెందిన బాలికను ప్రేమిస్తున్నాని వెంబడించి అమ్మాయి తల్లిదండ్రులకు తెలియకుండా బయటకు తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మహేశ్‌ను అదుపులోకి తీసుకొని ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

యువతిని మోసగించిన యువకుడికి..

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకొని యువతిని మోసగించిన యువకుడిని సిద్దిపేట టూటౌన్ పోలీసులు శుక్రవారం రిమాండ్ తరలించారు. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. హుస్నాబాద్ ఎల్లమ్మ బజార్‌కు చెందిన జాలిగాం శ్రీనివాస్, సిద్దిపేట పట్టణానికి చెందిన ఓ యువతితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పరుచుకున్నాడు.ప్రేమిస్తున్నానని నమ్మించి మెసం చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై లైంగిక దాడి కేసు నమోదు చేసి, శ్రీనివాస్ రిమాండ్‌కు తరలించామన్నారు.

రైతుబంధుకు కాంగ్రెస్ ఎగనామం

మంద యాదగిరి(ఫైల్)

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 19 : రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు కేసీఆర్ సర్కార్ అమలు చేసిన రైతుబంధు పథకానికి కాంగ్రెస్ సర్కార్ ఎగనామం పెడుతున్నదని బీఆర్ఎస్ ధూళిమిట్ట మండలాధ్యక్షుడు మంద యాదగిరి శుక్రవారం విమర్శించారు. వర్షకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న రైతుబంధు కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించలేదన్నారు. రైతుబంధు ఇవ్వకుండా దానికి సంబంధించిన డబ్బులను రుణమాఫీకి మళ్లించి సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఒకేసారి రూ. లక్షల రుణమాఫీ చేస్తామని మోసపూరిత హామీలనిచ్చి ఇప్పుడు దశలవారిగా రుణమాఫీ అంటూ డ్రామాలాడుతున్నట్లు ధ్వజమెత్తారు. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజులల్లో గట్టి గుణపాఠం చెప్పనున్నట్లు తెలిపారు.

మానవత్వం చాటుకున్న సీఐ

దవాఖానలోకి తీసుకుపోతున్న సీఐ శ్రీను

చేర్యాల, జూలై 19 : రోడ్డుపై పడిపోయిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో అటువైపుగా పోలీస్ వాహనంలో వెళ్తున్న సీఐ శ్రీను ఘటనను గమనించి సదరు వ్యక్తిని దవాఖానకు తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. కొమురవెల్లి మండంలోని కిష్టంపేటకు చెందిన బొంగు తిరుపతిరెడ్డి అనే వ్యక్తి చేర్యాల జాతీయ రహదారిలోని మార్కెట్ వద్ద మూర్ఛతో కిందిపోయాడు. అదే సమయంలో సిద్దిపేట నుంచి చేర్యాల వైపునకు వస్తున్న సీఐ వెంటనే తన వాహనాన్ని నిలిపి తిరుపతిరెడ్డిని చేర్యాల దవాఖానకు తరలించారు. అనంతరం బంధువులకు సమాచారం అందించడంతో సీఐ శ్రీనును పలువురు అభినందించారు.

బహిరంగ వేలం వాయిదా

చేర్యాల, జూలై 19 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి వారి ఆలయానికి సంబంధించిన వివిధ టెండర్ బహిరంగ వేలం పాటలను వాయిదా వేసినట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ తెలిపారు. టెండర్లలో పాల్గొనే వ్యక్తులు, సంస్థలు ఆలయంలో షెడ్యూల్ తీసుకొని టెండర్ బాక్స్‌లో వేయాలన్నారు. ఈ నెల 23న బహిరంగ టెండర్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

'లయన్స్' చేయూత

ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 19 : ధూళిమిట్ట మండల కేంద్రంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన తాడూరి శశి, తాడూరి శివప్రసాద్ అనే విద్యార్థులకు శుక్రవారం చేర్యాల లయన్స్ క్లబ్, ధూళిమిట్ట పరమేశ్వర రైస్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వారికి నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్‌ను అందజేశారు. లయన్స్‌క్లబ్ చేర్యాల అధ్యక్షురాలు డాక్టర్ నాగదీపాంజలి, కార్యదర్శి మహేశ్వరి, హెచ్ఎంలు కరుణాకర్, రేఖ, లయన్స్‌క్లబ్ సభ్యు లు అరుణ, బెజగం కొండయ్య, వీరబత్తిని సత్యనారాయణ, తడ్క లింగం, సింగదేవర ధర్మరాజు, బుర్ర సత్యనారాయణ, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The public in general are here by informed that Smt. Davugari Spandana, W/o. Ramarao, R/o. Anantharaopally Village, Gajwel Mandal, Dist: Siddipet, has approached my client bank/finance and release of loan and offered her property of RCC House No. 6-32/2/A/1 situated in Sy No. 130/A,B,C with Plot No. 171/Part, Area Measuring 143.81 Sq.Yds with built up Area 818.12 Sq.Fts, situated at Mutrajpally Village (Under Gajwel Pragnapur Municipality), Gajwel Mandal, Dist: Siddipet and the same was bounded by North : Plot No. 170, South: House of Yerraballi @ Mangalibabu Constructed on Plot No. 171/Part, 172, East: Part of Sy No. 130, West: 18'-0" Road acquired through Registered sale Deed D.No. 2290/2024 ,SRO Gajwel and further informed that its Original link Registered Sale Deed Vide D.No. 5532/ 2005,SRO Gajwel pertaining to above property was lost. Hence the general Public are informed to submit objections/claims if any within (7) days of this publication to me, for sanction and release of loan in respect of the above property in favour of Smt. Davugari Spandana and mortgaging the same in favour of my client bank/Finance. If no objections are received within the above stipulated time, it shall be deemed that there are no objections and my client will proceed further, Later no objections will be entertained.

Sd/- **PINNA RAMULU**
Acvocate & Notary
Siddipet, **Cell No. +91 9849321422**